క్లుప్తంగా

రేషన్‌షాపుల బంద్‌కు సహకరించాలి

బాన్సువాడ రూరల్‌: శనివారం నుంచి చేపట్టనున్న రేషన్‌ షాపుల బంద్‌కు రేషన్‌ డీలర్లు, ప్రజలు సహకరించాలని డీలర్ల సంఘం డివిజన్‌ అధ్యక్షుడు జనార్దన్‌ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గంగాధర్‌ గుప్తా, రాష్ట్ర కమిటీ సభ్యులు మంద శ్రీనివాస్‌లు కోరారు. కనీస గౌరవ వేతనం, డీలర్ల కమీషన్‌ పెంపు తదితర డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచినా స్పందన రాకపోవడంతో రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సమ్మెలో పాల్గొంటున్నామన్నారు.

పెరిక సంఘం జిల్లా కోశాధికారిగా సిద్ధరాములు



భిక్కనూరు: కామారెడ్డి జిల్లా పెరిక సంఘం జి ల్లా కోశాధికారిగా రామేశ్వర్‌పల్లికి చెందిన బోడపుంటి సిద్ధరాములును నియమించారు. ఈ మేరకు పెరిక సంఘం జిల్లా అధ్యక్షుడు కుంచాల శేఖర్‌ శుక్రవారం నియమాక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా సిద్ధరాములు మాట్లాడుతూ..పెరిక కులస్తుల సంక్షేమం కోసం కృషి చేస్తానన్నారు.

రజకులకు అన్ని పార్టీలు టిక్కెట్లు కేటాయించాలి

కామారెడ్డి అర్బన్‌: అన్ని రంగాల్లో వెనుకబడ్డ రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడంతో పాటు వచ్చే ఎన్నికల్లో అన్ని ప్రధాన పార్టీలు జిల్లాకు ఒకటి చొప్పున రజక అభ్యర్థులకు టిక్కెట్లు ఇవ్వాలని చాకలి ఎస్సీ సాధన సమితి రాష్ట్ర యూత్‌ కార్యదర్శి దేవరి నందు డిమాండ్‌ చేశారు. ఎస్సీలకు అమలు చేసినట్టుగానే దళిత బంధు పథకాన్ని అమలు చేయాలన్నారు.

ఆలయ అభివృద్ధికి విరాళం



భిక్కనూరు: సిద్ధరామేశ్వరాలయం అభివృద్ధికి దొమకొండ మండలం మాందాపూర్‌ గ్రామానికి చెందిన గాంధారి సిద్ధయ్య–జయలక్ష్మి దంపతులు శుక్రవారం రూ.11,116 అందజేశారు. ఈ సందర్భంగా విరాళ దాతలను ఆలయ పునర్నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిటీ చైర్మన్‌ అందె మహేందర్‌రెడ్డి, ఈవో శ్రీధర్‌, పూజారి రాజేశ్వర శర్మలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న నిరసన దీక్షలు



భిక్కనూరు: కాచాపూర్‌లో ఎంఎస్‌ఎన్‌ ఫ్యాక్టరీ వ్యర్థాల నుంచి కాపాడాలంటూ వీడీసీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన దీక్షలు శుక్రవారం నాటికి 39వ రోజుకు చేరుకున్నాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు గ్రామస్తులు దీక్షా శిబిరంలో కూర్చుని ఫ్యాక్టరీ యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

బీటీ రోడ్డు పనులు ప్రారంభం



దోమకొండ: అంబారిపేట మూలమలుపు నుంచి అంచనూరు గ్రామం వరకు బీటీ రోడ్డు పనులను శుక్రవారం జెడ్పీటీసీ తీగల తిర్మల్‌గౌడ్‌ ప్రారంభించారు. రూ.కోటి 20 లక్షలతో పనులు ప్రారంభించి పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఎంపీపీ కానుగంటి శారద, అంబారిపేట ఎంపీటీసీ ఫిరంగి రాజేశ్వర్‌, అంచనూరు ఎంపీటీసీ లక్ష్మి, ఉప సర్పంచ్‌ నరేష్‌, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ తల్లి ఆలయ కమిటీ ఎన్నిక



నస్రుల్లాబాద్‌(బాన్సువాడ): మండల కేంద్రంలో శుక్రవారం ఎల్లమ్మతల్లి నూతన ఆలయ నిర్మాణం కోసం ఆలయ కమిటీని ఎన్నుకున్నట్లు గౌడ్‌ సంఘం సభ్యులు తెలిపారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా కూని సాయాగౌడ్‌, ప్రధాన కార్యదర్శిగా స్వామి, క్యాషియర్‌గా ఇల్లెందుల సాయాగౌడ్‌ను ఎన్నుకున్నారు. గ్రామ బీఆర్‌ఎస్‌ అధ్యక్షులు కంది మల్లేష్‌, సర్పంచ్‌ అరిగె సాయిలు కమిటీ సభ్యులను సన్మానించారు.ఉమ్మడి నిజామాబాద్‌ బీఆర్‌ఎస్‌వీ చైర్మన్‌ డాక్టర్‌ ఈ. శ్రీనివాస్‌ గౌడ్‌, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా దశాబ్ది ఉత్సవాలు

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా ఆయా నియోజకవర్గాల్లో ప్రభుత్వ కార్యాలయాల వద్ద స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఎగురవేశారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే వివిధ శాఖల ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. అమరవీరుల స్తూపాల వద్ద నివాళులర్పించారు. తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు. రాష్ట్ర అవతరణ వేడుకల్లో బీఆర్‌ఎస్‌తో పాటు బీజేపీ, కాంగ్రెస్‌, వామపక్ష నాయకులతో పాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సమయంలో చోటు చేసుకున్న ఘటనలు, ఆవశ్యకత గురించి నేతలు, అధికారులు ప్రసంగించారు. – సాక్షి నెట్‌వర్క్‌



ఎల్లారెడ్డి ఆర్డీవో కార్యాలయంలో .. ఆర్డీవో శ్రీను



బాన్సువాడలో.. డీసీసీబీ చైర్మన్‌ భాస్కర్‌రెడ్డి



నిజాంసాగర్‌లో.. తహసీల్దార్‌ నారాయణ



బిచ్కుంద తహసీల్‌లో..



జుక్కల్‌ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..ఎంపీపీ



బాన్సువాడ మండల పరిషత్‌ కార్యాలయంలో..



దోమకొండ పోలీస్‌స్టేషన్‌లో..



నాగిరెడ్డిపేట మండల పరిషత్‌ కార్యాలయం వద్ద..



ఎల్లారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే సురేందర్‌



పెద్దకొడప్‌గల్‌ తహసీల్‌లో.. తహసీల్దార్‌ దశరథ్‌



బాన్సువాడ బీజేపీ కార్యాలయం వద్ద..



మద్నూర్‌లో .. సర్పంచ్‌ దరాస్‌ సురేశ్‌



కామారెడ్డి క్రైం: బీఆర్‌ఎస్‌ పట్టణ శాఖ ఆధ్వర్యంలో..



పిట్లం మండల పరిషత్‌లో.. ఎంపీపీ కవిత



రాజంపేట తహసీల్‌లో.. తహసీల్దార్‌ శాంత



దోమకొండ సబ్‌రిజిస్ట్రార్‌ కార్యాలయంపై..



తాడ్వాయి తహసీల్‌లో.. తహసీల్దార్‌ వెంకటేష్‌



పద్మాజివాడిలో.. సర్పంచ్‌ మడిపెద్ది కవిత



లింగంపేట ఎమ్మార్సీ కార్యాలయం వద్ద ..ఎంఈవో రామస్వామి



జిల్లా టీఎన్‌జీవోస్‌ భవనంపై .. జిల్లా అధ్యక్షుడు నరాల వెంకట్‌రెడ్డి



కామారెడ్డి ఎంపీడీవో కార్యాలయంలో ..



బీబీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద..



భిక్కనూరు సౌత్‌క్యాంపస్‌లో ..



నస్రుల్లాబాద్‌ ఎంపీడీవో కార్యాలయం వద్ద .. ఎంపీపీ పాల్త్య విఠల్‌



బీజేపీ కార్యాలయం ముందు జెండావిష్కరిస్తున్న జిల్లా అధ్యక్షులు అరుణతార



చుక్కాపూర్‌ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో..



హన్మాజీపేట్‌ పీహెచ్‌సీలో రక్తదానం చేస్తున్న బీఆర్‌ఎస్‌ నేతలు



ఎస్పీ క్యాంప్‌ కార్యాలయంలో ఎస్పీ బి.శ్రీనివాస్‌ రెడ్డి

నేడు రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించాలి



చిన్నమల్లారెడ్డిలో రైతు వేదికను పరిశీలిస్తున్న ఎంపీడీవో శంకర్‌ నాయక్‌

కామారెడ్డి రూరల్‌: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఎంపీడీవో శంకర్‌నాయక్‌ సూచించారు. శుక్రవారం మండలంలోని చిన్నమల్లారెడ్డి గ్రామంలోని రైతు వేదికను ఆయన పరిశీలించారు. రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలపై కార్యక్రమాలతోపాటు రైతులతో సహపంక్తి భోజనాలు చేయాలన్నారు. అంతేకాకుండా. రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్తు ద్వారా ప్రయోజనం పొందిన రైతులతో సమావేశంలో మాట్లాడించాలన్నారు.

ఘనంగా జరుపుకుందాం

బిచ్కుంద(జుక్కల్‌): అన్ని రైతు వేదికలలో శనివారం ఘనంగా రైతు దినోత్సవం జరుపుకుందామని ఎంపీపీ అశోక్‌ అన్నారు. శుక్రవారం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిషత్‌లో జాతీయ జెండా ఎగురవేశారు. ఎంపీడీవో ఆనంద్‌, ఏవో పోచయ్య, ఎంపీవో మహిబూబ్‌, ఏఎంసీ చైర్మన్‌ నాగ్‌నాథ్‌ పటేల్‌ పాల్గొన్నారు.

ఏర్పాట్ల పరిశీలన

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): రైతువేదికల వద్ద చేపట్టనున్న రైతు దినోత్సవ నిర్వహణకు సంబంధించి చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం స్థానిక తహసీల్దార్‌ సయ్యద్‌ అహ్మద్‌ మస్రూర్‌, ఎంపీడీవో రఘు, ఎంపీవో శ్రీనివాస్‌ పరిశీలించారు. ఈ సందర్భంగా గోపాల్‌పేట, ఆత్మకూర్‌ గ్రామాలోని రైతువేదికలను వారు సందర్శించారు. అధికారులు, సర్పంచ్‌లతో వారు చర్చించారు.

కాంగ్రెస్‌ కార్యక్రమాలు ప్రజలకు తెలియజేయాలి



మాట్లాడుతున్న నేషనల్‌ కో–ఆర్డినేటర్‌ శ్రీనివాస్‌

పెద్దకొడప్‌గల్‌(జుక్కల్‌): కాంగ్రెస్‌ పార్టీ చేపట్టబోయే కార్యక్రమాల గురించి ప్రజలకు తెలియజేయాలని యూత్‌ జోడో బూత్‌ జోడో నేషనల్‌ కో–ఆర్డినేటర్‌ శ్రీనివాస్‌ పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్‌ కార్యాలయంలో యూత్‌ జోడో బూత్‌ జోడ్‌ కార్యక్రమం మాజీ ఎమ్మెల్యే గంగారాం ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీనివాస్‌ మాట్లాడుతూ..యూత్‌ జోడో బూత్‌ జోడో కార్యక్రమంలో ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. జుక్కల్‌ నియోజవర్గ యూత్‌ జోడో బూత్‌ జోడో ఇన్‌ఛార్జి రామకృష్ణా రెడ్డి, పీసీసీ డెలిగేట్‌ విఠల్‌ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాలపై అవగాహన

నిజాంసాగర్‌(జుక్కల్‌): తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను గ్రామ పంచాయతీల్లో ఘనంగా నిర్వహించాలని స్థానిక ఎంపీడీవో నాగేశ్వర్‌ సూచించారు. శుక్రవారం మండల పరిషత్‌ కార్యాలయంలో ఉత్సవాల నిర్వహణపై సర్పంచులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. రోజువారీగా కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలన్నారు. ఉత్సవాల నిర్వహణపై ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు. సమావేశంలో మండల వ్యవసాయశాఖ అధికారి అమర్‌ ప్రసాద్‌, నీటిపారుదలశాఖ ఏఈ శివ ప్రసాద్‌, ఎంపీవో అబ్బాగౌడ్‌ తదితరులున్నారు.

సమర్థవంతంగా నిర్వహించాలి

నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి): దశాబ్ది ఉత్సవాలను పోచారం గ్రామంలో సమర్థవంతంగా నిర్వహించాలని నాగిరెడ్డిపేట ఎంపీవో శ్రీనివాస్‌ సూచించారు. పోచారం జీపీ కార్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని పలురికార్డులను ఆయన తనిఖీ చేశారు. ఉత్సవాల సందర్భంగా గ్రామంలో రోజువారీ కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు.

ఆర్చరీ క్రీడాకారులకు సన్మానం

దోమకొండ: సీఎం కప్‌ ఆర్చరీ పోటీల్లో రాష్ట్రస్థాయిలో బంగారు, వెండి పతకాలు సాధించిన క్రీడాకారులు సింధూజ, నిఖితలను శుక్రవారం సన్మానించారు. జిల్లా ఆర్చరీ అసోసియేషన్‌ అధ్యక్షుడు తీగల తిర్మల్‌గౌడ్‌తో పాటు ఎంపీపీ శారద, సర్పంచ్‌ నల్లపు అంజలి తదితరులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సీడీసీ చైర్మన్‌ ఐరేని నర్సయ్య, బీఆర్‌ఎస్‌ మండల అధ్యక్షుడు గంధ్ర మధుసూదన్‌రావ్‌, ఎంపీటీసీ నిమ్మ శంకర్‌, కదారి రమేష్‌, రైతుబంధు మండల అధ్యక్షుడు నర్సారెడ్డి, ఉపసర్పంచ్‌ గజవాడ శ్రీకాంత్‌ తదితరులున్నారు.



సన్మానిస్తున్న ప్రజాప్రతినిధులు

బ్యాంకు సేవలను వినియోగించుకోవాలి



సదస్సులో మాట్లాడుతున్న బ్యాంకు అధికారులు

తాడ్వాయి(ఎల్లారెడ్డి): బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని ఎస్‌బీఐ జనరల్‌ మేనేజరు మంజు శర్మ అన్నారు. క్రిష్ణాజీవాడి రైతు వేదిక కార్యాలయంలో శుక్రవారం ఎస్‌బీఐ 8వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా, అటల్‌ పెన్షన్‌ యోజన తదితర వాటిపై అవగాహన కల్పించారు. ఎస్‌బీఐ ద్వారా పొందే ప్రయోజనాలపై వివరించారు. సర్పంచ్‌ భూషణం, ఉప సర్పంచ్‌ తిరుపతి రెడ్డి, బ్యాంక్‌ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించాలి

కామారెడ్డి రూరల్‌: మొక్కలతోనే మానవాళి మనుగడ ఆధారపడి ఉంటుందని ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం వాటరింగ్‌డేను పురస్కరించుకుని కామారెడ్డి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని మొక్కలకు నీళ్ల పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరూ చర్యలు చేపట్టాలన్నారు. మొక్కలు ఎండిపోకుండా ఉదయం, సాయంత్రం నీళ్ల పట్టాలన్నారు. వైస్‌ ఎంపీపీ నరేష్‌, ఎంపీటీసీలు అనంతలక్ష్మి, భాగ్యలక్ష్మి, ఎంపీడీవో శంకర్‌ నాయక్‌ పాల్గొన్నారు.

‘పార్టీని పణంగా పెట్టి తెలంగాణ ఇచ్చింది’

- కాంగ్రెస్‌ నేత వడ్డేపల్లి సుభాష్‌ రెడ్డి

రామారెడ్డి (ఎల్లారెడ్డి): కాంగ్రెస్‌ అగ్రనేత సోనియా గాంధీ ఆంధ్రాలో కాంగ్రెస్‌ పార్టీని పణంగా పెట్టి తెలంగాణ ఇచ్చిందని ఎల్లారెడ్డి కాంగ్రెస్‌ ఇన్‌చార్జి వడ్డేపల్లి సుభాష్‌ రెడ్డి అన్నా రు. శుక్రవారం రామారెడ్డిలో కాంగ్రెస్‌ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి సుభాష్‌ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్‌ పార్టీ అయితే, తెలంగాణను దోచుకుంటుంది కేసీఆర్‌ కుటుంబమని విమర్శించారు. కర్ణాటక ఫలితాలతో బీఆర్‌ఎస్‌ పార్టీలో వణు కు పుట్టిందని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్‌ పార్టీనే అన్నారు. అనంతరం జాతీయ జెండా ఎగురవేసి, సోనియాగాంధీ చిత్రపటానికి జెడ్పీటీసీ మోహన్‌ రెడ్డి ఆధ్వర్యంలో క్షీరాభిషేకం చేశారు. నాయకులు సర్సాగౌడ్‌, మహేందర్‌ రెడ్డి, నామాల రవి, శ్రీనివాసరెడ్డి, అంబానీ ప్రసాద్‌ పాల్గొన్నారు.



రామారెడ్డిలో మాట్లాడుతున్న సుభాష్‌ రెడ్డి

ఆధ్యాత్మికం

బోనాల పండుగ



లింగంపేట(ఎల్లారెడ్డి): మెంగారంలో శుక్రవారం యాదవులు, ముదిరాజ్‌లు పెద్దమ్మ, దుర్గమ్మలకు బోనాలు ఊరేగించారు. ఆలయాల చుట్టూ ఐదుసార్లు ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనాలు సమర్పించారు.

సదాశివనగర్‌లో ఊరడమ్మ పండుగ

సదాశివనగర్‌(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలో శుక్రవారం ఊరడమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేకంగా బోనాలు ఊరేగించి మొక్కులు తీర్చుకున్నారు. భూంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ దేవతల గుళ్లను ప్రారంభించి దేవతా మూర్తులను ప్రతిష్ఠించారు. అనంతరం బోనాలను ఊరేగించారు. వజ్జపల్లి గ్రామంలో బోనాలను ఊరేగించారు.

ఎడ్లబండ్ల ప్రదర్శన

లింగంపేట(ఎల్లారెడ్డి): శెట్పల్లిసంగారెడ్డి గ్రామంలోని దుర్గమ్మ, పోచమ్మ ఆలయాల చుట్టూ శుక్రవారం గ్రామస్తులు ఎడ్లబండ్లు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎడ్లబండ్లను అలంకరించారు. అనంతరం ఎడ్లబండ్లను గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఊరేగించారు. ప్రత్యేక పూజలు చేశారు. మొక్కులు తీర్చుకున్నారు. సర్పంచ్‌ అనిల్‌రెడ్డి పాల్గొన్నారు.

శబరి మాత ఆశ్రమంలో పల్లకీ సేవ

తాడ్వాయి(ఎల్లారెడ్డి): మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమంలో గురువారం రాత్రి పల్లకీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు శబరి మాత ప్రతిమ, దివ్యసమాధులను అందంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. శబరిమాత దివ్య పాదుకలు, చిత్రపటాన్ని పల్లకిలో ఉంచి ఊరేగింపు నిర్వహించారు.

సోనియా గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకం

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరింమకుని జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్‌ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఇచ్చిన నాటి కాంగ్రెస్‌ అధ్యక్షురాలు సోనియా గాంధీ చిత్రపటాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించి సోనియా గాంధీకి గిఫ్ట్‌గా ఇవ్వాలని కాంగ్రెస్‌ నేతలు కోరారు. – సాక్షి నెట్‌వర్క్‌



జిల్లా కేంద్రంలో సోనియా చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు